క్లుప్తంగా

బీజేపీ నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

రామడుగు: కొత్తపల్లి–గంగాధర వయా షానగర్ మీదుగా వెళ్లే రోడ్డు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట మంగళవారం రామడుగు మండలంలోని బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడారు. పది గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న రోడ్డును తవ్వి గుంతలమయంగా చేయడంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ ఈఈకి వినతిపత్రం సమర్పించగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు నరేష్, శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి



కోదండరాంకు వినతిపత్రం ఇస్తున్న గణేశ్

శంకరపట్నం: అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ కమిటీలు ఇళ్లు కేటాయించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేశ్ వినతిపత్రం అందించారు. హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో వినతి పత్రం అందించినట్లు గణేశ్ తెలిపారు. మండలంలోని మొలంగూర్ గ్రామంలో ప్రభుత్వభూమి సర్వే నంబర్ 708లో 15.32 గుంటల భూమి, 378లో 6.22 గుంటల భూమిలో గతంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంటి స్థలం కేటాయించగా , మిగతా భూమి ఆక్రమణకు గురవుతుందన్నారు. ప్రభు త్వ భూమి ఆక్రమణపై విచారణ చేయించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్తలం కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి పేదలకు భూమి కేటాయించేందుకు క్రుషి చేస్తానని హామి ఇచ్చారన్నారు.

చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మహేశ్, తదితరులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో మంగళవారం ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నిజానపురం చందు, కోలపురి శ్రీకాంత్, వెల్మ రఘుపతిరెడ్డి, మండల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలి

వీణవంక: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే ఉపాధ్యాయుల సహకారంతో సమగ్రంగా పూర్తయింది. ఎన్యుమరేటర్లు, సిబ్బందికి గౌరవవేతనం చెల్లించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంగళవారం మాట్లాడారు.

సన్మానం



సదానందంను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి సదానందంను పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వేముల పుష్పలత, ఆలేటి సుశీల, జూపాక మల్లేశ్వరి, సొల్లు సునీత, రవీందర్, మహమ్మద్ సాదిక్, కోడం నర్సింగం, మాడుగు సంజీవ్‌లు ఉన్నారు.

హోంగార్డుకు..

కరీంనగర్‌క్రైం: హుజూరాబాద్ ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆర్. రాజయ్య 30 సంవత్సరాలపాటు పోలీస్ శాఖలో సేవలందించి మంగళవారం విరమణ పొందారు. కమిషనరేట్‌లో సీపీ అభిషేక్ మహంతి చేతుల మీదుగా పూలమాల వేసి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. రిజర్వు ఇన్‌స్పెక్టర్(హోంగార్డ్స్) మోడెం సురేశ్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

హుజూరాబాద్: దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. దివ్యాంగుల సామాచారం వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘువుల శ్రీనివాస్ దివ్యాంగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. దివ్యాంగుల కమిటీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు పరబ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు స్వప్న, రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి మొగిళి, సహాయ కార్యదర్శి క్రాంతికుమార్, తదితరులున్నారు. పెద్దపల్లి జిల్లాలో బుధవారం నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రణవ్ కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే యాభైవేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేస్తుందన్నారు.

మానకొండూర్: మండలంలోని ఎమ్మార్సీ భవనంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు కల్పిస్తున్న సదుపాయాలు, పథకాలు, సేవలనుముఖ్య అధికారి ఇ. ఆంజనేయులు తెలియజేశారు. దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈవో మధుసూదనాచారి, హెచ్‌ఎం శ్రీనివాస్, జీవన్, టీచర్లు లకన్‌బాబు, ఉమారాణి, రాంప్రసాద్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో వంద రోజుల ఉపాధిహామీ పనులు చేసిన దివ్యాంగుడు రేగుల స్వామికి డీఆర్‌డీవో ప్రశంసాపత్రం అందించారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. కేశవపట్నం భవిత సెంటర్‌లో దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో లక్ష్మీనారాయణ బహుమతులు అందించారు.

చొప్పదండి: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ఎంఈవో దీక్షితుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. సెంటర్‌లోని స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజిరెడ్డి, శ్రీనివాస్, పద్మ, కృష్ణ, శ్రీనివాస్, సురేందర్, రమేశ్ పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని భవిత కేంద్రంలో దివ్యాంగులకు పోటీలు నిర్వహించి బహుమతు ప్రదానం చేశారు. ఎంఈవో ఎ.వేణుకుమార్, కాంప్లెక్స్ ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం రత్నాకర్ రెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్, భవిత కేంద్రం ఇన్‌చార్జి తిరుమలదేవి, టీచర్లు సురేఖ, హరిత, సుధాకర్, క్రాంతి, శ్రీకన్య పాల్గొన్నారు.



మానకొండూర్: ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు, అధికారులు



హుజూరాబాద్: ప్రణవ్‌కు వినతిపత్రమిస్తున్న శ్రీనివాస్



రామడుగు: బహుమతులు అందిస్తున్న ఎంఈవో



ట్రైనీ కలెక్టర్‌ను సన్మానిస్తున్న గందె రాధిక



చొప్పదండి: 2కే రన్ ప్రారంభిస్తున్న గుర్రం నీరజ



జమ్మికుంట: ర్యాలీ ప్రారంభిస్తున్న చైర్మన్, కమిషనర్

ప్రజాపాలన విజయోత్సవాలు

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు డప్పు చప్పుళ్ల మధ్య మున్సిపల్ కార్యాలయం నుంచి హనుమాన్ దేవాలయం, అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. నిబద్ధతతో పనిచేసిన పారిశుధ్య కార్మికులు, మెప్మా ఆర్పీలను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక సత్కరించారు. పది సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు, పట్టణంలోని వీధి వ్యాపారులకు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. వేడుకకు హాజరైన ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్‌ను సన్మానించారు.ఆర్డీవో రమేష్ బాబు, కౌన్సిలర్ లావణ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, తహసీల్దార్ కె. కనకయ్య, హెల్త్ ఆఫీసర్ జరీనా, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

చొప్పదండి: ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ రన్‌ను ప్రారంభించగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు. వీధి విక్రయదారులకు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులు అందించారు. మహిళా శక్తి పథకం కింద సారీ డ్రైక్లీన్ సెంటర్‌ను ప్రారంభించారు. కమిషనర్ నాగరాజు, కొట్టె అశోక్, ప్రశాంత్ కుమార్, ఇప్పనపల్లి సాంబయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, దండె కృష్ణ, నలుమాచు రామకృష్ణ, గుంటి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని మున్సిపల్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన విజయోత్సవసభ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం నుంచి సభ ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు వావిలాల పీహెచ్‌సీ, ఐఎంఏ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మున్సిపల్‌లో అత్యుత్తమ సేవలందించిన 27 మందిని సత్కరించి, అవార్డులు అందజేశారు. మున్సిపల్ కార్మికులకు బీమా సౌకర్యాం కల్పించామని తెలిపారు. మహిళ సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మేనేజర్ రాజిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడావార్తలు

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న కరస్పాండెంట్ ప్రసాద్

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో హుజూరాబాద్‌లోని వివేకావర్ధిని పాఠశాల విద్యార్థులు సహస్ర, ఓ.మైటిఏంజెల్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ మాడిశెట్టి ప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు..

హుజూరాబాద్: పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్‌జెన్ స్కూల్ విద్యార్థిని బొడ్డు మహాలక్ష్మి కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు చేతుల మీదుగా విద్యార్థిని బహుమతి అందుకుందని పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి జెడ్పీ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి అప్ష మహావిష్ సైన్స్‌ఫెయిర్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. హెచ్‌ఎం జయప్రద విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీవరకు కొత్తపల్లి మండలం సెయింట్ జార్జ్ అంతర్జాతీయ స్కూల్‌లో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించగా విద్యార్థినికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు వచ్చిందని, మెమోంటోతో పాటు ప్రశంసా పత్రం అందుకుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో జనార్దన్‌రావు చేతులమీదుగా అవార్డు అందుకుందన్నారు. విద్యార్థిని జిల్లా నుంచి రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్‌కు ఎంపికైందని, విద్యార్థిని ప్రతిభ కనబరచడంలో సైన్స్ మాస్టర్ బాషవత్తిని ఓడెలుకుమార్, మాధవి కృషి ఎంతో ఉందన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

హుజూరాబాద్: శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరికచి రెండో స్థానంలో నిలిచిన మాంటిస్సోరి విద్యార్థిని ఖదీజా జర్రీన్‌ను మంగళవారం సత్యసాయి సేవా సంస్థ సభ్యులు మెమోంటోతో సన్మానించారు. మానవతా విలువలు, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, యువజన సమన్వయకర్త అకినపల్లీ శ్రవణ్, అంబరీష్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి గౌతమ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి శ్రవణ్ కుమార్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఆర్నకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు వడ్లూరి హారిక, ఏనుగల అక్షిత హుజూరాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ జూనియర్ హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచారని వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు.

విద్యార్థిని అభినందించిన సీపీ

రామడుగు: మహారాష్ట్రలోని పూణె ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమి 27వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన జిట్టవేణి రేవంత్ (ఆరో తరగతి) సిల్వర్ మెడల్ సాధించాడు. మంగళవారం కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి తన చాంబర్‌లో విద్యార్థిని అభినందించారు. ట్రైనీ ఐపీఎస్ వసుంధర యాదవ్, కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీహన్, కె.వసంత్‌కుమార్, కరాటే కోచ్ క్యాస రాజశేఖర్, జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: పట్టణానికి చెందిన విద్యోదయ విద్యాసంస్థల అధినేత, మాజీ ఎంపీపీ ఏబూషి రామస్వామి అంత్యక్రియల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని పాడె మోశారు. రామస్వామి మృతి తీరనిలోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల రామస్వామి మృతదేహానికి నివాళి అర్పించారు. అంత్యక్రియల్లో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, నాయకులు దేశినికోటి ప్రముఖులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ నివాళి అర్పిస్తున్న నాయకులు

శ్రీకాంతాచారికి నివాళి

హుజూరాబాద్: ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి వర్ధంతి నిర్వహించారు. శ్రీకాంతాచారికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



శంకరపట్నం: కేశవపట్నంలో...

శంకరపట్నం: కేశవపట్నంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి విశ్వబ్రాహ్మణులు, ఉద్యమకారులు పూలమాల వేసి నివాళి అర్పించారు.

సైదాపూర్: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆత్మబలిదానం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని మంగళవారం మండల ఇన్‌చార్జి దోమకొండ శ్రీనివాస్, అధికార ప్రతినిధి దోమకొండ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామంచ బాబురమేశ్, ఉపాధ్యక్షుడిగా పొత్తూరి ప్రశాంత్, కాంపెల్లి రాజు, మీసాల రాజు, ప్రధాన కార్యదర్శిగా కాంపెల్లి ఆంజనేయులు, కార్యదర్శిగా బొడ్డు రమేశ్, సంయుక్త కార్యదర్శిగా పొత్తూరి లక్ష్మిరాజం, ప్రచార కార్యదర్శిగా రామంచ పవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణిక్యం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా జేరిపోతుల రమేశ్, ఉపాధ్యక్షుడిగా బోయిని సంతోష్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, సదానందం, సురేశ్, కుమార్, పోచయ్య, బాలయ్య, రాజయ్య, సంపత్‌ను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు బోయని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



గట్టుభూత్కూర్ గ్రామ కమిటీ సభ్యులు

బెస్ట్ టీచర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న కోమలత

జమ్మికుంట: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రత్యేక టీచర్ కోమలతకు జిల్లా మహిళా, శిశు,దివ్యాంగుల సంక్షేమ అధికారి సబిత, జిల్లా బాలలసంరక్షణ అధికారి శాంత మంగళవారం బెస్ట్ టీచర్ అవార్డును అందజేశారు. ఉత్తమ దివ్యాంగ విద్యార్థిగా మాచినపల్లి గ్రామానికి చెందిన గూడిపాటి సాయిపవన్‌కు జిల్లా అధికారులు అవార్డు ప్రదానం చేశారు. సాయి మానసిక దివ్యాంగుల పాఠశాల వ్యవస్థాపక, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సూత్రపు బుచ్చిరాములు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జమ్మికుంట: పట్టణంలోని బ్రిడ్జి పక్కన రోడ్డు ఇరుకుగా నిత్యం వాహనదారులు, పాదాచారులతో రద్దీగా ఉంటుంది. రోడ్డుపక్కన ఉన్న ఎలక్ట్రికల్, ఇతర వ్యాపారులు ఫ్లై ఓవర్ గోడ పక్కన పైపులు, ఇతర సామగ్రిని పెడుతున్నారు. అసలే రోడ్డు ఇరుకు ఆపై సామగ్రి పెడితే ఎలా వెళ్లేది అంటూ పాదాచారులు, వాహనదారులు అంటూ వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు, పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకోవాలని, వాహనాలు నిలపకుండా ఇతర సామగ్రి పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారులు
ఎండీ అయాజ్, మున్సిపల్ కమిషనర్ 8978778080, రవి, టౌన్ సీఐ 8712670776

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి: చొప్పదండి పట్టణంతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. అమృత్ పథకం ద్వారా నియోజకవర్గంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల కోసం స్థలం గుర్తించాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులు సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

గంగాధర: ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. మధురానగర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎన్నికల ముందు హామీలను నెరవేర్చుతానని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తానన్నారు. మున్సిపల్ చైర్మన్ నీరజ, వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మహేశ్, తిరుమల, ఎల్లేశ్ యాదవ్, అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, నారాయణ, ఆనందరెడ్డి, రమణారెడ్డి, నర్సయ్య, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, కనుకయ్య, రాజిరెడ్డి, రమేశ్, మల్లేశం, చందు, అశోక్, గంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రికి వినతి

హుజూరాబాద్: జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మంగళవారం సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు వినతిపత్రం సమర్పించారు.

బదిలీపై వెళ్తున్న పోలీసులకు సన్మానం

రామడుగు: రామడుగు పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుళ్లు ననవాల భూమయ్య, మునిగాల రత్నంగౌడ్, బొమ్మదేవి రవీందర్‌ను ఎస్సై శేఖర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

బాల్య వివాహాలపై అవగాహన

శంకరపట్నం: బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై కేజీబీవీ విద్యార్థినులకు ఐసీడీఎస్ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

హుజూరాబాద్/సైదాపూర్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.

మహిళల హర్షం

మానకొండూర్: మైలారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులతో మహిళా సమాఖ్య భవనం ఆవరణలో మంగళవారం బోరుబావి వేశారు. దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

నిలిచిన కొనుగోళ్లు

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్‌లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లు నిలిచాయి. సింగిల్‌విండో నిర్వాహకులు సన్నరకం ధాన్యాన్ని తూకం వేసేందుకు లేనిపోని కొర్రీలు పెడుతున్నారని సీపీఐ నేత, మాజీ జెడ్పీటీసీ రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజయ్య, పలువురు , నాయకులు, రైతులు ఆరోపించారు.

ఆర్థికసాయం

చిగురుమామిడి: ఇందుర్తి పాఠశాల అభివృద్ధికి 2000–01 పదోతరగతి విద్యార్థులు రూ. 20 వేలు హెచ్‌ఎం ఖాతాలో జమచేశారు.

ట్రైనింగ్ ప్రోగ్రాం

హుజూరాబాద్: హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుళ్లకు మంగళవారం రాత్రి సీఐ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ ఎలా నిర్వహించాలనే అంశాలను కానిస్టేబుళ్లకు వివరించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

చొప్పదండి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐఎస్ అశోక్ కుమార్ అన్నారు. జవహర్ నవోదయలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

వీణవంక: ఘన్ముక్కుల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగాయి.

రేపు పేరెంట్స్ మీట్

హుజూరాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5న విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

మంచి భోజనం అందించాలి

సైదాపూర్: విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దార్ మంజుల నిర్వాహకులకు సూచించారు.

టీచర్లకు న్యాయం చేయాలి

మానకొండూర్: 317 జీవోతో నష్టపోయిన టీచర్లకు న్యాయం చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షులు ఆదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.

ఆశా కార్యకర్తల నిరసన

సైదాపూర్: కుష్ఠు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలను పారితోషికం ఇస్తేనే విజయవంతంగా పూర్తి చేస్తామని ఆశా కార్యకర్తలు అన్నారు. సైదాపూర్ పీహెచ్‌సీ ఎదుట బైటాయించి నిరసన తెలిపారు.

చిగురుమామిడి: కనీస వేతనం రూ.18 వేలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లెప్రసీ, పల్స్‌పోలియో చుక్కల బిల్లులు తక్షణం విడుదల చేయాలని ఆశాకార్యకర్తలకు కోరారు. చిగురుమామిడి పీహెచ్‌సీ ఎదుల ధర్నా చేశారు.

కేసు నమోదు

చిగురుమామిడి: రామంచ గ్రామ మోయతుమ్మెద వాగు నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. రాజేశ్ తెలిపారు. ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశామని, ఓనర్లపై కేసు నమోదు చేశామన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఇమ్రాన్

జమ్మికుంట: హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మంగవారం పట్టణానికి చెందిన జిల్లా ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ మర్యాద పుర్వకంగా కలిశారు. అనంతో శాలువతో సత్కరించారు.

పరామర్శ

శంకరపట్నం: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన టీడీపీ మండల అధ్యక్షుడు సయ్యద్‌ఆరీఫ్ కుటుంబాన్ని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాంచందర్ పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.పదివేలు అందించారు.